# ఓటెయ్యని వాళ్లు 2లక్షలకు పైనే..

**● కూకట్‌పల్లిలో.. 2019లో 57.72 శాతం..**
**● 2023లో 53.96 శాతం**

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 1 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో 2019 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 57.72 శాతం ఓటింగ్ నమోదు కాగా.. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 53.96 శాతం ఓటింగ్ నమోదైంది. గత ఎన్నికలతో పోలిస్తే 3.76 శాతం ఓటింగ్ శాతం తగ్గింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో 3,72,854 ఓట్లు ఉండగా 2,15,213 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో తుది ఓటరు జాబితా ప్రకారం 4,63,684 ఓటర్లు ఉండగా కేవలం 2,50,287 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే 35 వేలకు పైగా ఓటర్లు.. ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకున్నప్పటికీ శాతం పరంగా చూస్తూ తగ్గినట్టుగానే తెలుస్తుంది. గత ఎన్నికలకు.. ఈ ఎన్నికలకు మధ్య వ్యత్యాసం ఇలా ఉంది.

**గడప దాటని పట్టణ ఓటర్లు..**

కూకట్‌పల్లిలో గతేడాదితో పోలిస్తే ఓట్లసంఖ్య పెరిగినప్పటికీ ఓట్లశాతం భారీగా తగ్గింది. ఓటరు జాబితాలో భారీగా ఓటర్లు చేరినా.. పోలింగ్ రోజున సమీపంలోని కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి చూపలేదు. గ్రామీణ ప్రాంత ఓటర్లు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోగా పట్టణ ఓటర్లు మాత్రం గడప దాటడానికి ఇష్టపడం లేదు. పోలింగ్ రోజున ఇచ్చే సెలవును పిల్లాపాపలతో కలిసి షికార్లకు వెళ్తూ ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తుంది. మరికొంత మంది ఊర్లకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆసక్తి చూపడంతో ఇక్కడ ఓటింగ్ తగ్గింది. అలాగే ఓటరు జాబితా రూకల్పనలో లోపాలు కూడా పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి.

**2019 ఎన్నికల్లో..**

| | |
|---|---|
| తుది ఓటరు జాబితాలో మొత్తం ఓటర్లు | : 3,72,854 |
| ఓటు హక్కును వినియోగించుకున్న వారు | : 2,15,213 |
| పురుషులు | : 1,12,758 |
| మహిళలు | : 1,02,448 |
| ఇతరులు | : 7 |
| పోలింగ్ శాతం | : 57.72 శాతం |

**2023 ఎన్నికల్లో..**

| | |
|---|---|
| తుది ఓటరు జాబితాలో మొత్తం ఓటర్లు | : 4,63,684 |
| ఓటు హక్కును వినియోగించుకున్న వారు | : 2,50,287 |
| పురుషులు | : 1,29,880 |
| మహిళలు | : 1,20,391 |
| ఇతరులు | : 7 |
| పోలింగ్ శాతం | : 53.96 శాతం |

## అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటిన తిరుపతిరావు



యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాల్య దశలోనే ప్రోత్సాహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ జహెద్ షరీఫ్ బాబా అన్నారు. అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్ కు చెందిన ఈగల ప్రసాద్ తేజ దంపతుల కుమారుడు ఈగల తిరుపతిరావు నవంబర్ 20న కిరిజిస్తాన్ లో జరిగిన అంతర్జాతియ ఓపెన్ వారల్డ్ కప్ 2023 పవర్ లిఫ్టింగ్ పోటిలో డెడ్‌లిఫ్ట్ 220 కిలోల బరువు ఎత్తి ప్రథమ విజేతగా బంగారు పతకం, అలాగే బెంచ్‌ప్రెస్ 120 కిలోల బరువు ఎత్తి ప్రథమ విజేతగా బంగారు పతకం, స్క్వాట్ 180 కిలోల బరువు ఎత్తి అందులోనూ ప్రథమ విజేతగా బంగారు పతకం సాధించి తెలంగాణ సత్తాచాటాడు. విజేతగా పర్వత్‌నగర్‌కు తిరిగి వచ్చిన తిరుపతిరావును ఘనస్వాగతం పలికిన కాలనీవాసులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బి.శంకర్ గంగపుత్ర, వి.శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

– అల్లాపూర్,డిసెంబర్1

# కూకట్‌పల్లి పోరు ఏకపక్షమే..?

**● కారుజోరుతో హస్తం డీలా..? ● గాజు గ్లాసుకు వచ్చే ఓట్లెన్ని..**
**● స్వతంత్రులు ఉనికిని చాటుతారా..?**
**● ఎన్నికల ఫలితాలపై జోరుగా సాగుతున్న చర్చలు**

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 1 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో పోరు ఏకపక్షమే కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కారు స్పీడును అందుకోవడంలో ప్రతిపక్షాలు దారుణంగా విఫలమయ్యాయని.. బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఓటర్లు భావిస్తున్నారు. గురువారం ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియడంతో ఆయా పార్టీల నేతలు ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల సరళిని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆయా సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేయగా.. కాలనీలు, బస్తీలలోని ప్రజలు, నాయకులు కూడా ఎగ్జిట్ పోల్స్ తరహాలో ఫలితాలను అంచనా వేస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో పదేండ్ల కాలంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు చేపట్టిన అభివృద్ధి పనులు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదలకందిన సంక్షేమ ఫలాలు, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే స్థానిక నాయకుడిగా కృష్ణారావును అన్ని వర్గాల ప్రజలు ఆదరించినట్లు తేల్చుతున్నారు. మరోవైపు కాలనీలు, బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులంతా బీఆర్ఎస్‌ను ఆదరించినట్లు తెలుస్తుంది. ప్రతిపక్షాలైన కాంగ్రెస్, జనసేన పార్టీల నేతలు స్థానికేతరులు కావడం కూడా బీఆర్ఎస్‌కు కలిసొచ్చిందని చెప్పుకోవచ్చు. ఎన్నికల్లో పలు అంశాలపై ప్రజలు విడిపోయినా చివరికి బీఆర్ఎస్‌కే ఓటేసినట్లు ప్రజలు బహిరంగంగా చెప్పుకోవడం కనిపించింది. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు 30వేలకు పైచిలుకు మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆయా వర్గాల ప్రజలు భావిస్తున్నారు.

**కారు స్పీడుకు డీలాపడ్డ హస్తం..**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో కారు స్పీడును అందుకోవడంలో హస్తం డీలా పడిందని ప్రజానాడిలో తెలుస్తుంది. కూకట్‌పల్లిలో పీజేఆర్, వడ్డెపల్లి నర్సింగరావుల తర్వాత కాంగ్రెస్ పార్టీ దాదాపుగా కనుమరుగైంది. గత ఎన్నికల్లో టీడీపీ పొత్తులో భాగంగా స్వర్గీయ ఎన్‌టీఆర్ మనవరాలు నందమూరి సుహాసిని బరిలోకి దిగి ఓటమిపాలైంది. తర్వాత జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగిన కాంగ్రెస్ ఎక్కడా కూడా డిపాజిట్ దక్కించుకోలేదు. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో ఊపులోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానికేతరుడైన బండి రమేశ్‌ను బీఫామ్ ఇచ్చి రంగంలోకి దిగడంతో టికెట్ ఆశించిన వెంగళరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పార్టీని వీడారు. కూకట్‌పల్లి హద్దులు తెలియని బండి రమేశ్ కాంగ్రెస్ పార్టీ నేతలను పట్టుకునే సరికే పుణ్యకాలం కాస్తా కరిగిపోయింది. ఏపీ రాజకీయాలలో చంద్రబాబు అరెస్ట్ విషయంలో ఓ సామాజిక వర్గం నేతలు పరోక్షంగా కాంగ్రెస్‌కు మద్దతిస్తుందని భావించినా చివరాఖరుకు మెజార్టీలు బీఆర్ఎస్ వైపు నిలిచారు. దీంతో క్యాడర్ లేని పార్టీ ఎన్నికల ప్రచారాన్ని అరువు నేతలు, అడ్డమీది కూలీలతో సాగించిన ఆ నాయకుడు.. పోలింగ్ రోజున బూత్‌లలో స్థానిక అభ్యర్థులను కూర్చోబెట్టడంలో వెనుబడిపోయారు. ఒక సామాజిక వర్గాన్ని నమ్ముకుని వచ్చిన ఆ నాయకుడికి అంతంతమాత్రంగానే ఓట్లు పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ బోగస్ ప్రచారంతో సైలెంట్ ఓట్లు పడ్డాయని.. అదృష్టం కలిసొస్తే డిపాజిట్ దక్కించుకుంటామని ఆ పార్టీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు.

**గాజు గ్లాసుకు వచ్చే ఓట్లెన్ని..?**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీకి వచ్చే ఓట్లెన్నని లెక్కలేస్తున్నారు. బీజేపీ, జనసేన పార్టీలు రాష్ట్రంలో పొత్తులో భాగంగా కూకట్‌పల్లి బరిలో జనసేన పార్టీ అభ్యర్థిగా ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ బరిలోకి దిగిన విషయం తెలిసిందే. గత ఎన్నికలలో టీడీపీకి మద్దతుగా పనిచేసిన ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందు బీజేపీలో చేరి రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలతో హడావిడి చేసి టికెట్ బరిలో నిలిచాడు. తీరా కూకట్‌పల్లి స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో రాత్రికిరాత్రే బీజేపీ నుంచి జనసేనలో చేరి టికెట్ దక్కించుకున్న ప్రేమ్‌కుమార్ కూకట్‌పల్లిలో క్యాడర్‌లేని జనసేను పట్టుకుని ఎన్నికల బరిలో దూకాడు. బీజేపీ నేతలు కలిసి రాకపోవడం.. జనసేనకు క్షేత్రస్థాయి నాయకులు లేకపోవడంతో ప్రచారంలో వెనుకబడిపోయారు. ఈ ఎన్నికల్లో కనీసం డిపాజిట్ దక్కించుకున్నా గొప్పేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**స్వతంత్రుల ప్రభావం ఉండేనా..?**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, జనసేన పార్టీల మధ్యే త్రిముఖ పోటీ ఉండే అవకాశముందని స్వతంత్రుల ప్రభావం నామమాత్రంగానే ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# గతేడాది కంటే స్వల్పంగా పెరిగిన ఓటింగ్..

**కుత్బుల్లాపూర్‌లో 57.19 శాతం పోలింగ్ నమోదు**

దుండిగల్,డిసెంబర్1: గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 57.19శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 6లక్షల99వేల130మంది ఓటర్లకు గాను 3లక్షల99వేల852 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గం పరిధిలో పురుష ఓటర్లు 3లక్షల 66వేల 707మంది, మహిళా ఓటర్లు 3లక్షల 32వేల 264 మంది ఉన్నారు. వీరితో పాటు మరో159 మంది ఇతరులు ఉన్నారు. కాగా సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 52.8శాతంతో 3లక్షల 69వేల 140 మంది తమ ఓటుహక్కును వినియోగించుకోగా, ఇంకా చాలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. దీంతో రాత్రి పొద్దుపోయేంత వరకు పోలింగ్ కొనసాగింది. దీంతో పోలైన ఓట్ల వివరాలు తేలేందుకు రాత్రి పొద్దుపోయింది. దీంతో శుక్రవారం మొత్తం పోలైన ఓట్ల వివరాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. నియోజకవర్గం పరిధిలో మొత్తం 590 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 3లక్షల99వేల852 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తేలింది. ఇందులో 2లక్షల6వేల973 మంది పురుషులు, 1లక్ష 92వేల 828 మంది మహిళలు ఓటు వేయగా, మరో 51మంది ఇతరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా నియోజకవర్గం పరిధిలో 57.19శాతం ఓటింగ్ నమోదు అయింది.

**స్వల్పంగా పెరిగిన ఓటింగ్ శాతం..**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 5లక్షల16వేల259 మంది ఓటర్లకు గాను 2లక్షల 88వేల909 మంది ఓటు హక్కును వినియోగించుకోగా ఓటింగ్ శాతం 55.97గా నమోదైంది. గత ఎన్నికల సమయానికి కంటే ఈ ధపా ఎన్నికల నాటికి నియోజకవర్గం పరిధిలో 1లక్షా82వేల 871 మంది ఓటర్లు పెరిగారు. అయితే ఓటింగ్ శాతం మాత్రం కేవలం 1.22శాతం మాత్రమే పెరిగింది. మొత్తంగా 57.19 శాతం ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. ఇందులో దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, నాగులూర్‌లోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్ 13లో అత్యధికంగా 85.03శాతం ఓటింగ్ నమోదు అయింది. ఇక్కడ మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 534 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే బాచుపల్లిలోని సిల్వర్‌ఓక్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 79/ఏ, పోలింగ్ బూత్‌లో అత్యల్పంగా 9.76శాతం మాత్రమే ఓటింగ్ నమోదైంది. ఇందులో 779 మంది ఓటర్లకు అవకాశం కల్పించగా కేవలం 76 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనిని బట్టి గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద మొత్తంలో ఓటుహక్కును వినియోగించుకోగా, నగరంలో ఉండే గొప్పవాళ్లు మాత్రం ఓటింగ్‌కు దూరంగా ఉన్నట్లు స్పష్టమవుతుంది.


**Andhra Pradesh State Financial Corporation**
(Incorporated under the State Financial Corporation Act. LXIII of 1951)
**RANGAREDDY (WEST) BRANCH**

**PUBLIC NOTICE**

This is to inform to the public at large that A.P.State Financial Corporation is proposing to sanction a medium term loan of Rs.100.00 lakhs to M/s.Cleo Skin Clinic, located at MIG-549, Road No.1, KPHB Colony, Kukatpally, Medchal-Malkajgiri District to meet cost of renovation of the clinic and acquire the additional electro medical equipment ***under MSME-MTLScheme***. The promoter is offering the following property towards Collateral Security for the above medium term loan and submitted the documents/title deeds with an intention to create equitable mortgage in favour of our Corporation.

**SCHEDULE OF PROPERTY**

**Smt.Golkonda Vani** is offering freehold interest in All that open plot bearing Plot No.13 admeasuring 327.66 Sq. Yards, situated in between H.No.546 & 547/MIG, covered by Sy.No. 1009, KPHB Colony, Kukatpally Village & Mandal, under GHMC Kukatpally circle,Medchal - Malkajgiri District, together with easementary rights and buildings constructed/to be constructed thereon. The property is bounded by North: APHB open plot, South: 80' wide road, East: H.No.546/MIG and West:H.No.547/MIG.
The surety is claiming title to the above property by virtue of Regd. Sale Deed Doc.No.4729/2021 dated 07.06.2021.
Therefore, public are hereby cautioned not to enter into any contracts / agreement with the above borrower / surety in respect of above property. If any person / Financial Institution / Bank have any objections, with regard to the said property, please inform the undersigned in writing with documentary proof within 7 days from the date of this notice, otherwise the Corporation will proceed with equitable mortgage by way of Deposit of title deeds. Thereafter, no complaints shall be entertained and the mortgage created in favour of corporation is valid and binding on all the concerned

Sd/-
**SENIOR BRANCH MANAGER**
RANGAREDDY (WEST) BRANCH
A.P.STATE FINANCIAL CORPORATION

Date: 01.12.2023
Place: Hyderabad

5-9-194, Chirag Ali Lane, P.B.No:165, Hyderabad - 500 001
9866512501, 040 – 23201646, 23202550, 23202551 e-mail:rrw-general@tgsfc.in


## అయ్యప్పపడి పూజకు కౌన్సిలర్‌కు ఆహ్వానం..



దుండిగల్‌లో శుక్రవారం నిర్వహించనున్న అయ్యప్పస్వామి మహాపడి పూజలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షం పొందాలంటూ పలువురు అయ్యప్ప మాలాదారులు(స్వాములు) గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. శంభీపూర్‌కృష్ణను కలిసిన వారిలో దుండిగల్ గ్రామ మాజీ సర్పంచ్ కావలిగణేశ్, నల్తూరి శ్రీకాంత్, రంగయ్య, బెజుగం శ్రీను, ప్రమోద్, భాను, శంకర్, శ్రీను, రోహిత్, క్రాంతి, శ్రీరాం పాల్గొన్నారు.

– దుండిగల్,డిసెంబర్1



## నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

సిటీబ్యూరో, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): కుత్బుల్లాపూర్‌లోని భౌరంపేట్‌లోని అంబిటస్ పాఠశాలలో షేడ్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సందేశాత్మక నృత్యాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యావరణ సామాజిక పాలన, టాన్ల ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ డైరెక్టర్ మధుశ్రీ వేమూరి హాజరయ్యారు. స్కూల్ ఫౌండర్ నరేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ లలితానాయుడు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL**
**O.S. No.457 of 2023**

BETWEEN:-
Smt.G.Swaroopa ...Plaintiff
And
Tahsildar,&Others ….Defendants

To,
**ALL CONCERNED**

Please take notice that the above-named Plaintiffs have filed the above suit against you and others for Declaration of legal heirs & others reliefs in the above court and the above said suit is posted on 05-12-2023 at 10:30 AM for your appearance either in person or through an advocate, failing which the case will be decided in your absence as per law.

"By order of Hon'ble court"
Sd/- **K.GANESH,** Advocate
H.No.4-99/1, Lalgadimalakpet Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District -500101.
**Mobile No.9848745748**